# పల్నాటి వీరచరిత్ర

పల్నాటి వీరశౌర్యాన్ని వీరావేశంలో ఆనాటి వీరుల గొప్పదనాన్ని తెలియచేస్తూ చెప్పేకథే పల్నాటి వీరచరిత్ర. పల్నాటివీరుల ప్రతాపాన్ని కళ్లకుకట్టినట్లు చూపుటకుగాను ఈ కథకుడు కత్తి, డాలు ధరించి నృత్యం చేస్తూ కథచెబుతాడు. సహాయకులుగా వీరజోడు హార్మోనియం కళాకారులు. వారి వాద్యాలు వాయిస్తూ వంతపాడుతూ ఉంటారు. కథకుడి కాళ్లకు మరియు ధరించిన కత్తికి గజ్జెలు ఉంటాయి.

పల్నాటి వీరచరిత్రలోని ముఖ్య ఘట్టాలైన కోళ్లపందెం, నాగమ్మ, బ్రహ్మనాయుడుల వైరం, పెద్దన్నరాయబారం, వీర్ల అంకమ్మ పుట్టుక, బాలచంద్రుని జననం మరియు బాలచంద్ర విజయం మొదలైన ఘట్టాలను వీర కరుణ రసాలతో కథనుచెప్పే కథకుడు ప్రేక్షకులను ఆకట్టుకుంటాడు.

ఈ కథకుని పేరు శ్రీ వెన్నపూస వెంకటేశ్వర రావు. ఈయన స్వగ్రామం పొన్నూరు. పల్నాడులో జరిగిన కథకు ఆ ప్రాంతంవాసుడు కాక పొన్నూరు వాస్తవ్యుడు చెప్పట కళాకారునికి ఈ కథావస్తువుపై ఉన్న మక్కువను తెలియచేస్తుంది.

పల్నాటివీరుల శౌర్యాన్ని అద్దంపట్టుచూ మాచర్లపట్టణం దగ్గరలో వీరుళ్ల గుడిలో ఆ వీరులు వాడినఖడ్గాలు, బరిసెలు, డాళ్లు అన్నీ భద్రపరచబడ్డాయి. సంవత్సరానికొకసారి వీరుల పండుగజరిపి ఆ ఆయుధాలను ఊరేగిస్తారు. ఆయుధాలు చూచునప్పడు అప్పటి పల్నాటి వీరులు యుద్ధం చేస్తున్నంత ఉద్వేగం కలుగుతుంది. బాలచంద్రుడు యుద్ధంలో గాయపడినప్పడు గంగధార వద్దకూర్చుని గాయంకడుక్కొని బయటకువచ్చిన ప్రేగులు లోపలికిత్రోసి బిగించికట్టుకొని మళ్లీ యుద్ధానికి వెళ్లినట్లు చరిత్రచెబుతోంది. పై కారణం వల్ల కథకుడు పల్నాటివీరుల శౌర్యానికి ప్రతీక అయిన కత్తి, డాలులతో కథ చెప్పటకు ఔచిత్యముంది.

వీరి తండ్రి, తాత ఈ కథచెప్పేవారు. తర్వాత ఈ కళాకారుడు ఈ కథను చెప్పచున్నారు. వీరులనుకొలిచేటివారి ఇళ్లలో జరిగేపెళ్లిళ్లు, వీరుళ్లపండగలప్పడు వీరుళ్లను కొలిచేటప్పడు ఈ కథనుచెప్పించుకుంటారు.

ఈ కథకు 4 కళాకారులు కలరు (1) కథకుడు (2) వీరబోజోడువాయించు కళాకారుడు (3) హార్మోనియం వాయించు కళాకారుడు (4) వంతపాడు కళాకారుడు కలరు. వీరందరూ పిచ్చుకగుంట్ల కులానికి చెందినవారు.